క్లుప్తంగా

నేడు అయిభీమవరంలో రెండో రోజు గడప గడపకు

ఆకివీడు: మండలంలోని అయిభీమవరం గ్రామంలో గురువారం మధ్యాహ్నం 3 గంటలకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం రెండో రోజు జరగనుందనివైఎస్సార్ సీపీ నియోజకవర్గ కార్యాలయ ప్రతినిధి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి జెడ్పీటీసీ, ఎంపీపీలతో పాటు ఇతర నాయకులు, సచివాలయ సిబ్బంది, మండల అధికారులు పాల్గొంటారని పేర్కొన్నారు. అలాగే ఉదయం 9 గంటలకు ఉండి మండలం యండగండి గ్రామంలో 'ఏపీకి జగనే ఎందుకు కావాలంటే.. కార్యక్రమం, 10 గంటలకు ఆకివీడు మండలం పెద కాపవరం గ్రామంలో సీనియర్ రాజకీయ నాయకుడు కఠారి ప్రభాకరరావు విగ్రహావిష్కరణ జరగనున్నదని, 11 గంటలకు కాళ్ల మండలం బొండాడ గ్రామంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం ఉంటుందని వెల్లడించారు.

నేడు యండగండిలో 'వై ఏపీ నీడ్స్ జగన్'

ఉండి: మండలంలోని యండగండిలో గురువారం ఉదయం 9 గంటలకు 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు పీవీఆర్కే ఆంజనేయరాజు తెలిపారు. డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు ఆధ్వర్యాన నిర్వహించే ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తప్పక పాల్గొనాలని ఆయన కోరారు.

అఖండ అన్నసమారాధన

ఆకివీడు: శివ ప్రసాదం మహా ప్రసాదమని ఆకివీడు భీమేశ్వరస్వామి ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ గుర్రం హరనాథ్ అన్నారు. కార్తీక అన్నసమారాధన కమిటీ ఆధ్వర్యాన ఆలయ ప్రాంగణంలో బుధవారం అఖండ అన్నసమారాధనను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి, వైస్ చైర్మన్ పుప్పాల పండు, విప్ పడాల శ్రీనివాసరెడ్డి, తూర్పుకాపు కార్పొరేషన్ చైర్మన్ జగ్గురోతు విజయ్‌కుమార్, పెద్దింటమ్మ దేవస్థానం చైర్మన్ బొమ్మారెడ్డి మాధవరెడ్డి, డైరెక్టర్లు, బూత్ కన్వీనర్ కుంకట్ల దానయ్య, ఈఓ శ్రీనివాస రంగరాజు తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి జాతరకు శ్రీకారం

భీమవరం (ప్రకాశంచౌక్): భీమవరం గునుపూడి గ్రామ దేవత శ్రీ ఆదిలక్ష్మి రాజ్యలక్ష్మి పోలేరమ్మ అమ్మవారి 33వ మహా జాతరకు శ్రీ ఆదిలక్ష్మి రజక యూత్ అసోసియేషన్, శ్రీ ఆదిలక్ష్మి రజక సంఘ సంయుక్త ఆధ్వర్యాన బుధవారం ఆలయంలో ప్రధాన అర్చకులతో ప్రత్యేక పూజలు చేసి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా శ్రీ ఆదిలక్ష్మి జాతర ఉత్సవ కమిటీ నిర్వాహకులు కొత్తపల్లి వెంకటేశ్వరరావు, నేదునూరి గంగాధరం ,దొమ్మేటి సుబ్బయ్య, కొల్లేటి అయ్యప్పలు మీడియాతో మాట్లాడుతూ సంక్రాంతి సమయంలో రజక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే జాతరకు ఒక ప్రత్యేకత ఉందని, ఈ జాతర 2024 జనవరి 21న ప్రారంభమై 28న ముగుస్తుందని తెలిపారు. కార్యక్రమంలో చిటికెల లెఫ్ట్ బుజ్జి, రజక సంఘ మీడియా సెక్రెటరీ ఆదిత్య బాబీ తదితరులు పాల్గొన్నారు.

పెన్నాడ పాలెంలో పైప్‌లైన్ నిర్మాణానికి భూమి పూజ

పాలకోడేరు: పెన్నాడ పాలెం గ్రామంలో రూ.17 లక్షలు జల్ జీవన్ నిధులతో పైప్‌లైన్ నిర్మాణానికి బుధవారం డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని గ్రామాల్లో జల్ జీవన్ పథకం ద్వారా విడుదలైన నిధులతో ఓహెచ్ఆర్, పైప్‌లైన్‌ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. పనులు నాణ్యతగా ఉండాలని కాంట్రాక్టర్లకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ భూపతిరాజు చంటిరాజు, సర్పంచ్ చిల్లా అనూష, వైస్ ఎంపీపీలు ఆదాడ లక్ష్మీతులసి సోడదాశి నరేష్, ఎంపీటీసీ ఆరేపల్లి పెద్ద వెంకటస్వామి, విస్సాకోడేరు సర్పంచ్ బొల్లా శ్రీనివాస్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలతో భవిష్యత్ నాశనం

కాళ్ల: బాల్య వివాహాలు చేయడం వల్ల పిల్లల భవిష్యత్ నాశనం అవుతుందని తహసీల్దార్ టీఏ కృష్ణారావు అన్నారు. మండల కేంద్రం కాళ్ల అంగన్‌వాడీ కేంద్రంలో బేటీ బచావో.. బేటీ పడావో కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కె.సూర్యకుమారి ఆధ్వర్యాన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తహసీల్దార్ హాజరై మాట్లాడారు. బాల్య వివాహాలు వల్ల బాలికలు ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటారన్నారు. బాల్య వివాహాల్లో భాగస్వాములైన వారందరూ శిక్షార్హులు అవుతారని హెచ్చరించారు. బాల్య వివాహాలు నిరోధానికి అందరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ బందా విజయ ప్రసంగి, కార్యదర్శి ఎస్.సింధూజ, కుమారి, కేదారీశ్వరి, అంగన్‌వాడీ కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉండిలో శోభాయాత్ర

ఉండి: ఉండి సెంటర్‌లోని శ్రీరామ క్షేత్రం నుంచి రాజులపేటలోని శివాలయం వరకు బుధవారం భక్తులు శోభాయాత్రను నిర్వహించారు. అయోధ్య నుంచి తీసుకువచ్చిన అక్షింతలతో కూడిన కలశంతో ఈ యాత్రను నిర్వహించారు. కార్యక్రమంలో గుండాబత్తుల సుబ్బారావు, సన్నిధిరాజు చలపతిరావు, ఆళగిరి ఆనంద్, సూరవరపు వెంకటాచార్యులు, శేషాద్రి శ్రీను, కొమ్మన నాగబాబు పాల్గొన్నారు.

జగన్ పాలనలోనే సంక్షేమం, అభివృద్ధి

పాలకోడేరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలోనే రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి సంక్షేమం, అభివృద్ధి ఫలాలు అందాయని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు అన్నారు. విస్సాకోడేరు సచివాలయం 2లో సర్పంచ్ బొల్లా శ్రీనివాస్ అధ్యక్షతన బుధవారం జరిగిన 'ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే..' కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. గత ప్రభుత్వంలో ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి నెరవేర్చలేదని వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో హామీ ఇవ్వనివి కూడా అమలు చేసినట్లు చెప్పారు. ఒక్క ఈ గ్రామానికి సుమారు రూ.25 కోట్ల లబ్ధి గత ఏడాది కాలంగా జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ భూపతి రాజు సత్యనారాయణ రాజు (చంటి రాజు), సర్పంచ్ బొల్ల శ్రీనివాస్, పెన్మత్స శ్రీనివాసరాజు, ఉండి ఏఎంసీ చైర్మన్ బొక్కా వెంకటేశ్వరరావు, నాయకులు పిన్నంరాజు పృథ్వీరాజు, సొసైటీ చైర్మన్ గెద్దం జోషి, సామంతపూడి బాబు, సహదేవరాజు, పాలా రాధాకృష్ణ, కటికశ్రీదేవి, కొత్తపల్లి కాశీ విశ్వనాథరాజు, పెనుమాల రుచి, ఆరేపల్లి శ్రీనివాస్, బొల్లం గాంధీ, దెందుకూరి వెంకట్రాజు,దుండి అశోక్ బాబు, గంగిరాజు సత్యనారాయణ, బొక్కా రాంబాబు, నాయకులు, కార్యకర్తలు, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



పాలకోడేరు: విస్సాకోడేరులో మాట్లాడుతున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు

సంక్షేమ పథకాలే జగన్‌ను మళ్లీ గెలిపిస్తాయి

భీమవరం అర్బన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి గత నాలుగున్నరేళ్లలో ప్రజల కోసం సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి పనులే మళ్లీ సీఎంను చేస్తాయని ఎంపీపీల సంఘం జిల్లా అధ్యక్షుడు, ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజు అన్నారు. భీమవరం మండలం దిరుసుమర్రు గ్రామంలో ఏఎంసీ మాజీ చైర్మన్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు తిరుమాని ఏడుకొండలు అధ్యక్షతన 'ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే..' కార్యక్రమం నిర్వహించారు. విజయ నరసింహరాజు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి దేశంలో ఎక్కడా లేని గ్రామ సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి అవినీతి అక్రమాలు లేని పరిపాలన చేస్తున్నారన్నారు. ఆయన రాష్ట్రానికి, ప్రజలకు చేసిన మేలే మళ్లీ సీఎంగా వస్తారన్నారు. జెడ్పీటీసీ కాండ్రేగుల నరసింహరావు, ఏఎంసీ మాజీ చైర్మన్, మండల అధ్యక్షుడు తిరుమాని ఏడుకొండలు మాట్లాడారు. కార్యక్రమంలో మండల జేసీఎస్ కన్వీనర్ కోమటి రాంబాబు, సర్పంచ్ కోళ్ల బాలకృష్ణ, ఎంపీటీసీలు తేలి జోషఫ్ రవికుమార్, కేతా నాగమణి, అల్లూరి నరసింహరాజు, కొట్టి కుటుంబరావు, తిరుమాని ధనంజయ రాజు, నామన మహేష్, కేతా నాగబాబు, చిల్లే వెంకటేష్, పెనుమాల నరసింహస్వామి తదితరులు పాల్గొన్నారు.

జగన్ పాలనలో పేదలకు న్యాయం

భీమవరం (ప్రకాశంచౌక్): పేదలకు నూటికి నూరు శాతం న్యాయం చేసిన ముఖ్యమంత్రి జగనన్నే మళ్లీ రావాలని ప్రజలు కోరుకుంటున్నారని వైఎస్సార్ సీపీ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు గూడూరి ఉమా బాల, పార్టీ పట్టణ అధ్యక్షుడు తోట భోగయ్య, జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కోడే యుగంధర్ అన్నారు. 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో భాగంగా బుధవారం భీమవరం 20వ వార్డు సచివాలయం వద్ద కార్యక్రమం నిర్వహించారు. ముందుగా వార్డులో ర్యాలీ నిర్వహించి ఇంటింటికి వెళ్లి పథకాలపై ప్రచారం చేశారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి సభలో మాట్లాడారు. నవరత్నాల పేరిట సంక్షేమ పథకాలు అమలు చేసి పేదల అభ్యున్నతికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేశారన్నారు. చెప్పిన హామీలను కాకుండా చెప్పని హామీలను అమలు చేసిన జగనన్న పాలనను మళ్లీ మళ్లీ కోరుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో కామన నాగేశ్వరరావు, మానేపల్లి నాగన్న బాబు, గంటా సుందర్ కుమార్, కందికట్ల ఎడ్వర్డ్, పాలపర్తి జోనా, మెంటే బలరామమూర్తి, ఇంటి సత్యనారాయణ, రేవూరు గోగురాజు, పెన్నాడ శ్రీను, బొత్స ధర్మ, స్వరూప రాణి, మద్దుల కరుణాకర్, తుళ్లూరు చంటి, భలే ఏసుబాబు, కన్వీనర్స్ నల్లం రాంబాబు, చెల్లబోయిన సూర్య ప్రకాష్, పార్టీ నాయకులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

జగన్‌ను గుర్తించకపోతే పథకాలు మాయమే

ఆకివీడు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గుర్తుపెట్టుకోకపోతే సంక్షేమ పథకాలు మాయమైపోతాయని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు చెప్పారు. మండలంలోని గుమ్ములూరు గ్రామంలో 'ఏపీకి జగనే ఎందుకు కావాలంటే..' కార్యక్రమం బుధవారం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం, మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశాల్లో 97 శాతం అమలు చేసిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. మీ ఇంటికి వచ్చి మీ అవసరాలను తీరుస్తున్న వలంటీర్ వ్యవస్థను చంద్రబాబు అధికారంలోకి వస్తే రద్దు చేస్తానన్నారని, అమ్మఒడి ఉండదని, ఆరోగ్యం అందని ద్రాక్షే అవుతుందని, పింఛన్ల కష్టాలు మళ్లీ వస్తాయని, చేయూత, కాపునేస్తం వంటివి మీ దరికి చేరవన్నారు. ఇటువంటి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాల్సిన బాధ్యత మీదేనని, వీటిని కాపాడుకునేందుకు మీ చేతుల్లోనే ఉన్న ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన నాలుగున్నరేళ్లలో గ్రామంలో రూ.13 కోట్ల 38 లక్షలు వివిధ పథకాల కింద అందజేశారన్నారు. గ్రామంలో అభివృద్ధి పనులు రూ.30 కోట్ల మేర జరిగాయన్నారు. గత 74 ఏళ్లలో ఇటువంటి అభివృద్ధి జరిగిన దాఖలాలు లేవన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాసులు రాజు, జెడ్పీటీసీ వేగేశ్న వెంకట్రాజు(యండగండి శ్రీను), ఎంపీపీ కఠారి జయలక్ష్మి, త్రిసభ్య కమిటీ చైర్మన్ కేశిరెడ్డి మురళీ, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు అన్యం కృష్ణ, సర్పంచ్ కోట అనంతలక్ష్మి, జేసీఎస్ కన్వీనర్ పుప్పాల పండు, మండల బూత్ కన్వీనర్ అంబటి రమేష్, పార్టీ గ్రామ అధ్యక్షుడు చిక్కాల రామాంజనేయులు(చిన్నా), యడ్లపల్లి తాతాజీ, నందమూరి సత్యవతి, కత్తుల శ్రీను, డీడీఓ ఆనంద్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.



భీమవరం (ప్రకాశంచౌక్): 20వ వార్డులో వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న పార్టీ నాయకులు

ప్రజాదరణ ఉన్న ఏకైక నాయకుడు సీఎం జగన్

కాళ్ల: రాష్ట్రంలో ప్రజాదరణ ఉన్న ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కరేనని ఎంపీపీ పెనుమత్స విశ్వనాథరాజు, జెడ్పీటీసీ పచ్చిగోళ్ళ సోమేశ్వరరావు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గణేష్న రాంబాబు అన్నారు. మండలంలోని వేంపాడు గ్రామంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో గత నాలుగున్నరేళ్లలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాల వివరాలతో కూడిన డిజిటల్ బోర్డ్‌ను ప్రారంభించారు. వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గత టీడీపీ పాలనలో, ప్రస్తుత వైఎస్సార్ సీపీ ప్రభుత్వ పాలనలోనూ ఒకే బడ్జెట్ ఉన్నప్పటికీ అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎందుకు ప్రజలకు సంక్షేమ పథకాలు ఇవ్వలేకపోయారని ప్రశ్నించారు. కానీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను అదే బడ్జెట్‌తో ఎలా అందిస్తున్నరనేది ప్రజలు గ్రహించాలన్నారు. ఈ మార్పును గ్రహించిన నాడు ప్రజలు ఎల్లప్పుడూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఉండి నియోజకవర్గంలో ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటున్న పీవీఎల్ నర్సింహరాజును ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని హితవు పలికారు. తద్వారా ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉంటారని చెప్పారు. గ్రామంలో ఇంటింటికీ తిరిగి సంక్షేమ పథకాల లబ్ధిని ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ యర్రింకి పద్మావతి, మాజీ సర్పంచ్ వీరమల్లు బోసు, ఉప సర్పంచ్ వేగేశ్న సుమన్, వీరమల్లు గంగయ్య, కట్టా వెంకట్రావు, పెనుమత్స రంగరాజు, అధికారులు, వైఎస్సార్ సీపీ నాయకులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

జగనన్నే మళ్లీ సీఎం

వీరవాసరం: రాష్ట్రానికి జగనన్నే మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాల దుర్గా నాగమల్లేశ్వరరావు అన్నారు. మండలంలోని బాలేపల్లి గ్రామ సచివాలయం వద్ద నిర్వహించిన 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గడిచిన నాలుగున్నరేళ్లలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నో పరిపాలనా సంస్కరణలు, సంక్షేమ, అభివృద్ధి పథకాలను దేశమంతా ప్రశంసించేలా అమలు చేశారన్నారు. బాలేపల్లి, మెంటేపూడి గ్రామాల ప్రజలు పొందిన పథకాల లబ్ధి వివరాలను తెలిపే బోర్డును ప్రదర్శించారు. వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ యర్రంశెట్టి శ్రీనివాసరావు, జేసీఎస్ కన్వీనర్ మానుకొండ ప్రదీప్ కుమార్, పార్టీ మండల కన్వీనర్ కడలి ధర్మారావు, గొలగాని సత్యనారాయణ, గూడూరి ఓంకార్, బొంతు రమేష్, కోడే అప్పారావుపాల్గొన్నారు.



భీమవరం అర్బన్: దిరుసుమర్రులో మాట్లాడుతున్న ఎంపీపీల సంఘం జిల్లా అధ్యక్షుడు విజయ నరసింహరాజు



ఆకివీడు: గుమ్ములూరు సచివాలయం వద్ద డిజిటల్ బోర్డును ఆవిష్కరిస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్



కాళ్ల: గ్రామంలో ప్రజలకు గత పాలనకు జగన్ పాలనకు మధ్య వ్యత్యాసాన్ని వివరిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ



వీరవాసరం: బాలేపల్లిలో మాట్లాడుతున్న ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాల దుర్గా నాగమల్లేశ్వరరావు

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



భీమవరం 7వ వార్డులో సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

భీమవరం(ప్రకాశం చౌక్): అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ తెలిపారు. బుధవారం పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. ముందుగా రూ.39 లక్షలతో 7వ వార్డు మారుతి నగర్‌లో నిర్మించనున్న సీసీ డ్రెయిన్, బీటీ రోడ్డుకు, అలాగే రూ.36.30 లక్షలతో డ్రెయిన్, బీటి రోడ్డుకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయ జంక్షన్ నుంచి యనమదుర్రు డ్రెయిన్ వరకు రూ.32 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగున్నరేళ్లలో భీమవరం పట్టణాన్ని కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేసినట్లు తెలిపారు. గత పాలకుల హయాంలో జరిగిన అభివృద్ధి తమ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని ప్రజలు గుర్తించారన్నారు. ప్రతిపక్షాలు కేవలం తమ ఉనికిని చాటుకోవడానికి ప్రయత్నిస్తున్నాయే తప్ప మరొకటి కాదని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం.శ్యామల, ఎంఈ త్రినాధరావు, పార్టీ నాయకులు గూడూరి ఉమా బాల, తోట భోగయ్య, దెందుకూరి ప్రభావతి, గాదిరాజ రామరాజు, గూడూరు రాధాకృష్ణ, పెన్నాడ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా పథకాల అమలు

- డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు
- అయిభీమవరంలో గడప గడపకు మన ప్రభుత్వం

ఆకివీడు: అర్హతే ప్రామాణికంగా జగనన్న పథకాలు అమలు చేస్తున్నారని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు చెప్పారు. మండలంలోని అయిభీమవరం గ్రామంలో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లిన ఆయన మహిళలతో మాట్లాడుతూ పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. పలువురు మహిళలు తమకు పథకాలు అందుతున్నాయని, ఏ విధమైన అవినీతి, ఇబ్బందులు లేకుండా నేరుగా పథకాలు ఇస్తున్న జగన్‌కు రుణపడి ఉంటామని ఆనందంగా చెబుతున్నారని పీవీఎల్ తెలిపారు. గ్రామంలో రూ. 33 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులు చేసినట్లు వివరించారు. గ్రామంలో ఇళ్ల స్థల పట్టాల కోసం స్థల పూడిక పనులు రెండో సారి కూడా పూర్తి చేశామన్నారు. వారం రోజుల్లో లేఅవుట్ వేసి లబ్ధిదారులకు పట్టాలు అందజేస్తామన్నారు. గ్రామంలో మంచినీటి సమస్య పరిష్కారానికి త్వరలోనే రక్షిత మంచినీటి ట్యాంక్‌ను నిర్మిస్తామని చెప్పారు. గ్రామంలో మూడు రోడ్ల నిర్మాణం చేపట్టాలని అక్కడక్కడా ప్రజలు అడిగారని గడప గడపకు కార్యక్రమం పూర్తి అయిన తరువాత ప్రాధాన్యతా క్రమంలో రోడ్లు వేస్తామన్నారు. చెత్త సమస్య పరిష్కారానికి గ్రామస్తులతో సమావేశం నిర్వహించి తగిన స్థలం గుర్తిస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గాలి సామ్రాజ్యం, ఏఎంసీ చైర్మన్ ఎస్కె రసూల్‌బీబీ, ఎంపీపీ కఠారి జయలక్ష్మి, మాజీ ఎంపీపీ గొట్టుముక్కల సుబ్బరాజు(బాబ్జీరాజు), నగర పంచాయతీ వైస్ చైర్మన్లు పుప్పాల పండు, వంగా జ్యోత్స్న, మండల బూత్ కన్వీనర్ అంబటి రమేష్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు అన్యం కృష్ణ, కనుమూరి తస్సేల్ రాజు, కమతం మహేష్, పాగొల్లు రాజు, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండీ జహంగీర్, వైస్ ఎంపీపీలు కిల్లి రామకృష్ణ, సైదాల సూర్యనారాయణ, ఆర్బీకే మండల సభ్యుడు ఎరిచర్ల సాంబర్లిన్, నాతి రెడ్డి అన్నవరం, బచ్చు అచ్చారావు, పెన్మెత్స రంగరాజు తదితరులు పాల్గొన్నారు.



అయిభీమవరంలో మహిళకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు

అయోధ్య శ్రీరామ అక్షితలు

భీమవరం: అయోధ్యలో శ్రీరామ మందిరం నిర్మాణం పూర్తి చేసుకుని విగ్రహ ప్రతిష్ఠ, ప్రారంభోత్సవం 2024 జనవరి 22వ తేదీన జరగనున్న నేపథ్యంలో అయోధ్య నుంచి వచ్చిన అక్షితలు పశ్చిమ గోదావరి జిల్లా అంతటా అందిస్తున్నట్లు భీమవరంలోని త్యాగరాజ భవనం నందు విశ్వహిందూ పరిషత్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు వబిలిశెట్టి శ్రీ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అన్ని మండలాల నుంచి వచ్చిన కార్యకర్తలకు ఆయన అక్షింతలు అందజేశారు. అలాగే ప్రతి మండలం నుంచి గ్రామాలకు, గ్రామాల నుంచి ప్రతి ఇంటికి చేరాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో శృంగవృక్షం శ్రీ దత్త పీఠం నాగానంద సరస్వతి స్వామి మాట్లాడుతూ రామ జన్మభూమి ప్రతిష్ఠ రోజు ప్రతి ఒక్క కుటుంబం తమ ఇంటిలో కనీసం ఐదు దీపాలు వెలిగించాలన్నారు. రాముని వలే హిందువులందరూ సనాతన హిందూ ధర్మరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. జై శ్రీరామ్ నామస్మరణతో ప్రతి గ్రామం మార్మోగాలన్నారు. అనంతరం 1990లో అయోధ్యకు కరసేవకు వెళ్లిన ఆర్ఎస్ఎస్ కార్యకర్తలను సన్మానించారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ గోదావరి విభాగ్ సంఘచాలక్ మంతెన రామచంద్రరాజు, గంటా రాజన్న, మడిపల్లి శేఖర్, సునీత, కేవీ రమేష్, సింహాద్రి, కొప్పర్తి శ్రీనివాస్, చింతోజు ప్రసాద్, గరికిముక్కు సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.



అక్షితలతో విశ్వహిందూ పరిషత్ నాయకులు

విద్యార్థుల్లో ప్రాక్టికల్ నాలెడ్జ్‌ను పెంచాలి

భీమవరం: విద్యార్థుల్లో ప్రాక్టికల్ నాలెడ్జ్‌ను పెంచేందుకు అధ్యాపకులు కృషి చేయాలని నిట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ షేక్ మహబూబ్ సుభాని సూచించారు. డాక్టర్ బీవీ రాజు ఫౌండేషన్, విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ (విట్) సంయుక్త ఆధ్వర్యాన వన్ వీక్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌కు బుధవారం ఆయన హాజరై మాట్లాడారు. అధ్యాపకులు, విద్యార్థులకు తరగతి గదిలో బోధనతో పాటు ప్రాక్టికల్స్‌పై అవగాహన కల్పించాలన్నారు. తద్వారా విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగు పర్చుకునేందుకు దోహదపడుతుందన్నారు. రెడిమిక్స్ కాంక్రీట్ (ఆర్ఎంసీ) తయారీలో ఉపయోగించే మెటీరియల్స్, తయారీ విధానాన్ని ఇంజినీర్ సత్యనారాయణరాజు పర్యవేక్షణలో ప్రాక్టికల్‌గా వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.



అధ్యాపకులకు ఆర్ఎంసీ తయారీపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

మహాపడావును జయప్రదం చేయాలి

భీమవరం: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా తలపెట్టిన కార్మిక, కర్షక మహాపడావును జయప్రదం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చ సమావేశంలో కన్వీనర్ ఆకుల హరే రామ్ పిలుపునిచ్చారు. భీమవరం సీఐటీయూ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 27, 28 తేదీల్లో విజయవాడ జింఖానా గ్రౌండ్‌లో జరిగే మహాధర్నాలో రైతులు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ప్రజా సంఘాల నాయకులు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జుత్తిగ నరసింహ మూర్తి, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాజా రామ్మోహన్ రాయ్, తెలుగు రైతు సంఘం జిల్లా నాయకుడు తమ్మిసీడి నాగేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కంశెట్టి సత్యనారాయణ, ఏఐటీయూసీ జిల్లా నాయకుడు చెల్లబోయిన రంగారావు, సీఐటీయూ నాయకులు ఎం.రామాంజనేయులు, వాసుదేవరావు పాల్గొన్నారు.

శాశ్వత భూ హక్కు పత్రాల పంపిణీ

ఆకివీడు: ఎస్సీలకు శాశ్వత భూ హక్కు కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం చరిత్రాత్మకమని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. మండలంలోని గుమ్ములూరు పంచాయతీ కార్యాలయం వద్ద శాశ్వత భూ హక్కు పత్రాల్ని బుధవారం ఆయన ఆర్డీఓ శ్రీనివాసులు రాజుతో కలిసి పంపిణీ చేశారు. పీవీఎల్ మాట్లాడుతూ ఆకివీడులోని ధర్మాపుర అగ్రహారంలో ఉన్న ఎస్సీలకు మండలంలోని అప్పారావు పేట గ్రామంలో ఉన్న 15 ఎకరాల 50 సెంట్ల భూమిని 2001లో 33 మందికి పంపిణీ చేశారని చెప్పారు. వీరందరికీ శాశ్వత పత్రాల్ని అందజేస్తున్నామని ఆయన తెలిపారు. ఆర్డీఓ శ్రీనివాసులు రాజు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్న చర్యతో భూములకు అధిక ధరలు వచ్చే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ విజయ లక్ష్మి, ఎంపీడీఓ కందుల వాణి, త్రిసభ్య కమిటీ చైర్మన్ కేశిరెడ్డి మురళీ, ఎంపీపీ కఠారి జయలక్ష్మి, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు అన్యం కృష్ణ, సర్పంచ్ కోట అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



పత్రాలను పంపిణీ చేస్తున్న ఆర్డీఓ, పీవీఎల్

వడ్డీ రాయితీ పంపిణీ

వీరవాసరం: రైతులకు ఏ సమస్య వచ్చినా తక్షణమే స్పందిస్తున్నట్లు అండలూరు సొసైటీ చైర్మన్ మానుకొండ ప్రదీప్ కుమార్ తెలిపారు. సొసైటీలో బుధవారం జరిగిన వడ్డీ రాయితీ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతులకు అండగా నిలుస్తున్నారని చెప్పారు. రైతు భరోసా కేంద్రాల నిర్మాణం, పంటకు మద్దతు ధర, సకాలంలో బీమా పంపిణీ, రైతులకు ఆర్థిక చేయూత తదితర కార్యక్రమాలు చేపడుతున్నట్లు గుర్తు చేశారు. అండలూరు సొసైటీ పరిధిలో 1,350 మంది రైతులకు సుమారు రూ.30 లక్షలు మేర వడ్డీ రాయితీని పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో లింగం శ్రీనివాస్, చవాకుల రాజేష్‌కుమార్, బొంతు కాళిదాసు, సిబ్బంది పాల్గొన్నారు.